**జీవిత మంతటికి మధుర ఘట్టంగా నిలిచే పెళ్ళికి కట్నం సమస్య. అవసరంతో రాజీ పడటమా? ఆదర్శం కోసం ఎదిరించడమా?**

# "విజ్జీ...నిద్రపోతున్నావా?"

"లేదు....ఏమిటో చెప్పు—" ఇటు తిరిగింది విజ్జి.

"పోనీ, ఏదైనా ఉద్యోగం కోసం గట్టిగా ట్రై చెయ్యరాదూ ?–"

"ఉద్యోగమా ! ఉద్యోగమంటూ ఓ గాడిలోపడ్తే ఈ మాత్రం పట్టించుకొనే దిక్కుకూడా వుండదు. నువు చేస్తున్నావుగా రెండేళ్ళనించీ ఉద్యోగం....తల్లిదండ్రులకే పట్టనిది యిక అన్నా, వదినలకి పడ్తుందా ?–"

హతాశురాలైంది సుధ – ఈనాడు అన్నా,వదినల్నే కాదు తన తల్లిదండ్రుల్ని కూడా వేలెత్తి చూపుతోందా విజ్జి। ఎక్కణ్ణించి వచ్చింది దీని మాటల్లో ఈ గడుసుతనం, మొరటుదనం !

చల్లగా శరీరాన్ని తడుపుతూన్న వెన్నెల. వుండుండి మృదువుగా స్పృశిస్తూన్న పిలగాలి.. ఎన్ని వేసవి రాత్రులు ఇలాంటి వాతావరణంలో సరదాగా, నిష్పూచీగా కబుర్లు చెప్పుకుంటూ — ఏదీ, ఎప్పుడూ తనచేత్తో పెనవేసుకుని వుండిపోయే విజ్జి చెయ్యి! తనకి అడుగు దూరంలోపడుకుని ఆకాశంకేసి చూస్తోంది. ఆ కళ్ళలో ఇదివరకటి అమాయకత్వం లేదు. ఆ నోరు తెరిస్తే ఇదివరకులా మృదువైన మాటలు పిలకాల్వలో ప్రవాహంలా గంటల తరబడి నెమ్మదిగా సాగిపోవు. ఈ వాతావరణంలో ఇంచక్కని ఏకాంతంలో తనతో మాట్లాడేటప్పుడు కూడా ఆ తీరులో మార్పు లేదు.

"మీ పిన్నిగారు నేర్పుతున్నారా నీకివన్నీ?" కొంచెం కోపంగా అంది సుధ. వచ్చిన ఏడెనిమిది గంటల్లో గ్రహించినదాన్నిబట్టి విజ్జిమీద కొత్తగా పక్కింటి పిన్నిగారి ప్రభావం ఎక్కువ కన్పిస్తోంది సుధకి.

"ఏవన్నీ?" విసురుగా ఎదురుప్రశ్న వేసింది విజ్జి.

గతుక్కుమంది సుధ. అనటమెతే అనేసిందిగాని విజ్జికి సమాధానం చెప్పే శక్తి తనకుందా? మధ్యాహ్నానికి మధ్యాహ్నం తను పూర్తిగా మారిపోయి వచ్చేసరికి ....

గ్రీన్‌రూంలోకొచ్చి మేకప్ తీసేస్తున్న డ్రామా యాక్ట్రెస్‌లా విజ్జి నెత్తిమీదున్న నాలుగు పీచులూ పూడొచ్చేలా బిగించి వేసిన జడలో బుట్టెడు మల్లెపూలు — కట్టుకున్న కంచి పట్టుచీరా- మార్చేసి సింపుల్‌గా జానెడు మల్లెగండా, కాటన్ చీరా తన మామూలు రూపంలోకి మారేక గాని రిలీఫ్‌కల్గి నోరు పెగల్లేదు తనకి

"పెళ్ళిచూపులకూర్చున్నావు సరే— ఈ గంగిరెద్దు వేషమంతా ఏమిటే.... ఇవన్నీ వేసుకుంటేగాని రామన్నార్టా పెళ్ళివారు?"

"లేదులేవే.... ఏదో పక్కింటి పిన్నిగారు సరదాపడి మేకప్‌చేశారు- అయినా వచ్చేవాళ్ళకి ఈ వేషాలతో ఏం పన్లే...."

విజ్జి మాట పూర్తికాకుండానే ఆవేశం ఆపుకోలేక అటొచ్చిన వదినతోనూ అనేసింది "ఏమిటొదినా ఈ చాదస్తం?"— జాలిగా చూసింది వదిన.

"మీ అన్నయ్య నన్నెలా "చూశారో" నీకు తెల్సుగదా? నాకిలాటివన్నీ యిష్టమా చెప్పు?-"

వదిన మాట పూర్తికాలేదు. విసురుగా అందుకుంది విజ్జి- "అయితే నేనే యిష్టంగా యిలా గంగిరెద్దు వేషాలేసుకుని సంతలో పశువులాగ "నన్ను చూడమని" పెళ్ళివాళ్ళందరిముందూ కూర్చుంటున్నాను"— 'ఇష్టంగా' అని నొక్కి పల్కుతూ.

"అని నేనన్నానా సుధా! మన యిష్టాయిష్టాలువేరు. ఎంత కాదనుకొన్నా కొన్ని పద్ధతులు తప్పవు. తప్పవంటే మన అవసరం మరి. పదిహేనుపాయలుందని చక్కెర కొంటం మానేస్తున్నామా?"


ఆ పోలికకి రాబోయిన నవ్వు ఆగిపోయింది విజ్జి మరో వాగ్బాణంతో-

"కాని పోసి సంబంధాలకి అంత ఖరీదుపెట్టి చక్కెరకొని స్వీట్లూ. గీట్లూ చెయ్యకపోతేనేం. కాఫీ నీళ్ళు పోసి పొమ్మంటే సరిపోయేదిగా?"

"ఇప్పుడా స్వీట్ల గురించి ఎవరు బాధపడ్డారమ్మా. మాట వరసకేదో అంటే" వదిన నొచ్చుకుంది.

"అది సరే విజ్జీ. ఇప్పుడు వదినేమందనీ. నువ్వెలా ఒప్పుకున్నావు పిన్నిగారెవరో మేకప్ చేశారని-అని నేనాశ్చర్యపోతూంటే" అంది తను వదిన నొచ్చుకోడం చూసి.

"అందరూ అన్నయ్యలాంటి ఆదర్శమూర్తులూ, వదిన్లాంటి అదృష్టవంతు



# అవసరానికో అబ్బాయి

మాలా



వుండరు సుధా! తన ఇంటికి ఎలా వచ్చిందో. ప్రతిక్షణం గుర్తు చెయ్యాలా? మనకు తెలీదా? తను పెళ్ళి చూపులూ. కట్నాలు లేకుండా అల్ట్రామోడన్ పదతిలో ఈ ఇంటికొస్తే ఆ ప్రయోజకత్వమంతా తనదేనా? అలాంటి వాడెవడన్నా దొరికితే నేనూ అలాగే పోతాను తెమ్మను....నాక్కూడా అన్నయ్యలాంటి వాణ్ని. వదన్నానా? నేనేనా ఈ పద్ధతుల కోసం పరితపించిపోతున్నది."

పిన్ని, బాబాయ్ వప్పుకోకపోతే తన కొలీగ్ చెల్లెల్ని సింపుల్‌గా రిజిష్టర్ మేరేజ్ చేసుకుని వచ్చేసిన అన్నయ్యకి తనతోపాటు బ్రహ్మరథం పటి, కన్పించిన ప్రతివాళ్ళకీ ఘనంగా చాటింపు వేసిన విజ్జేనా ఇది! అన్నయ్య కాదు - కట్నం తీసుకోకపోడం. ఇవ్వటం ఘనతగా భావించే తన అన్నయ్యని, ఆస్థిని వదలుకుని వచ్చేసిన వదిననే 'ఆదర్శమూర్తి' అంటి ఆ రోజు

"నకు తెలీదు సుధా! ఆడవాళ్ళకి పెళ్ళవడంతో చాలా స్వార్థం వచ్చేస్తుంది ముఖ్యంగా అత్త. ఆడబిడ్డలంటే ఎలాటి వాళ్ళకీ పడదు. కొందరు తెలివిగా పైకి కనపడరంతే"—

ఎంతో మంచిదిలా. స్నేహంగా వుండే వదిన గురించి విజ్జి ఇలాటి అభిప్రాయం వెలిబుచ్చటం ఆశ్చర్యంగా వుంది సుధకి

"...స్టూడెంట్ లైఫ్‌లో సవాలక్ష ఆదర్శాలుంటాయి. చిన్నతనం. ఆవేశం అనుభవం లేనితనం... ఆ వూపులో అనుకునేవన్నీ జరిగితే కావలిసిందేముంది? మొదట్లో పెళ్ళిచూపులంటేనే మనకి అలర్జీ ఇప్పుడు పోయిందేవిటే.... వాకిట్లో ఆ తతంగమంతా చూసి కంపరమెత్తే దొడ్డిదోవన తప్పించుకుపోయి బెడ్‌రూంలో కూచున్నావు! నాకు తప్పలేదు ఎప్పుడో మనం అనుకున్నట్టుగానె ఎక్కడో. ఎవరో పరిచయమై, పరస్పరాభిప్రాయాలు తెల్సుకుని, మనసులు కల్సుకుని. ఓహ్.... ఓహ్ .. ఏం ఊహా ప్రపంచాలు అవన్నీ నిజం కావాలంటే సాధ్యమా? ఎదీ ఐదేళ్ళ కాలేజి జీవితంలో, నీకింకా అదనం రెండేళ్ళు ... మరో రెండేళ్ళ ఉద్యోగ జీవితం పోనీ నీకు సన్నిహితంగా వచ్చి పెళ్ళిదాకా దారితీసిన స్నేహం ఒక్కటైనా ఉందా చెప్పు.

ఎప్పుడో ఏదో చేశామని "మా ఆడపడుచు కట్నాలకి వ్యతిరేకం" అంటూ మన కాలేజీనాటి యాంటీడౌరి ప్రొసెషన్ల ఫొటోలు చూపి. "మా పెళ్ళిలాగే జరిగింది" ని ఆల్బంలో దాచుకున్న తన మేరేజ్ సర్టిఫికెట్ చూపి— ఇదంతా నా మీద ఆపేక్ష? వచ్చినవాళ్ళు మొహం ఎదురుగా 'ఓహోహో' అని నవ్వేసి చల్లగా జారుకుంటారో, వెనక ఎలాంటి ప్రచారాలు మొదలెడారో తనకి తెలీదా?— అయినా తను తెచ్చిన కట్న కానుకలేం ఆపాయ్యమంటం లేదుకదా, అన్నయ్య సంపాదనంతా దోచిపెట్టమంటం లేదుకదా.... నాన్న సంపాదనలో కొన్న ఎక్విప్‌మెంట్‌తోనే ప్రాక్టీసుపెటి ఇప్పుడు రెట్టింపు సంపాదిస్తున్నాడన్నయ్య అసలు మనం తెలివి తక్కువగా ఆలోచించేవాళ్ళంగానీ. ఆడపిల్లలు తండ్రి ఆస్తిలో ఏ కొంచె




మైనా అనుభవించే అవకాశం వుండీ అంటే ఇదే - పదో, పదిహేనో వేలు కట్నం పేర ఇచ్చి చేతులు దులుపుకుంటారు. ఆ పైన వెనక మిగిలేదంతా అనుభవించే దెవరేం ?" —

ఇక వినలేనట్లు చెవులు మూసుకోబోయి

పుస్తకములు

మీ అబ్బాయి 7 వ తరగతి పాస్ కావాలా? VJS సిండికేటువారి మోడల్ టెస్టు పేపర్సు (జవాబులతో) చదివించండి పాస్ గ్యారంటీ. ఒక్కొక్క సబ్జెక్టు రు. 2-50 ఆరు సబ్జెకులు కలిపి రు. 12-00 మాత్రమే. అడ్వాన్సు M. O. ద్వారా మా డీలరుకు పంపినచో V.P.P. ద్వారా పంపబడును.

డీలరు : శ్రీ దుర్గా బుక్ డిపో,
మెయిన్ బజారు, విజయవాడ—1.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్కలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010.

SUVARNA

ధైర్యం చాలక వూరుకుంది సుధ. ఆ వాగ్దాటి దిగ్భ్రాంతి కల్గిస్తోంది. ఎక్కడికక్కడ ఏదో సమాధానం కోసం తెరచిన నోరు తెరచినట్టే ఆశ్చర్యంలో అట్టేవుండిపోతోంది — "ధారపొయ్యటం." "దోచిపెట్టటం" — ఎవరి ప్రభావమూ లేకుండానే ఇంతలా ఎడ్యుకేట్ అయిందా ఇది! జీవితానికి పెళ్ళి తప్ప మరో ధ్యేయం లేనటుగా వుంది విజ్జి ధోరణి ఆ పెళ్ళికి వదిన అడ్డుపడ్తోందని ... ఈ ఆశపిలలకి అన్న భార్యకన్నా చవకయినదేదీ దొరకదు కాబోలు సాధించటానికీ, నెపం మోపటానికీ!

తనతోపాటు యెదిగిన స్నేహితురాలు తమ యింట్లో కీలకమైన ఆయిదేళ్ళ విద్యార్థి జీవితంలో వేసుకున్న పునాదులు పెగల్చుకుని యిలా అనారోగ్యకరం అయిన ధోరణిలో ఆలోచించడం చూస్తుంటే మనసు ఆక్రోశిస్తోంది. పునాదులమీద మొండిగోడలు మిగిలినా ఫర్వాలేదు. పుటగొడుగులు మొలుస్తున్నాయి. ఏదో చెప్పి, వాదించి విజ్జి ధోరణి మార్చాలని ఆరాటంగా వుంది. కాని ... విజ్జి ఆఖరుగా లేవదీసిన ఆర్గ్యుమెంటుకి ఏం సమాధానం చెబుతుంది? ఆ లైన్లో తనింతవరకూ ఆలోచించి యెరగదు.

ఒక బిస్కెట్ పాకెట్ కొనితెస్తే నల్గురు పిల్లలకీ సమంగా పంచిపెట్టే తల్లిదండ్రులు, పండగ వస్తే అందరికీ సమంగా కొత్తబట్టలు కుట్టించే అమ్మా నాన్నా, ఎవరికి ఒళ్ళు వెచ్చబడ్డా ఒకేలా గిలగిల్లాడిపోయే అమ్మా నాన్నా .... ఏ విషయంలోనైనా తమ ప్రేమని పిల్లలందరికీ సమంగా పంచుతారని అనుకోడమే తెల్సు తనకి. అంతకుమించి ఆస్తుల పంపకం వరకూ వెళ్ళి ఆలోచించడం తన దృష్టికి ఎందుకో హీనంగా తోస్తుంది - కాని ... ఊహించడానికీ, ఆలోచించడానికీ హీనంగా, అసహ్యంగా కూడా తోచే చేదునిజాలు, ఆలోచించక తప్పని రియాలిటీస్ చాలా వున్నాయి. ఆర్థిక సూత్రానికి కట్టుబడని బంధం ఏది? డబ్బు .... ఎవరికి అక్కర్లేదు? అది లేకపోతే ఈ ప్రపంచంలో చైతన్యంఏది? అలాటి డబ్బుని పిల్లలు ఎవరికివాళ్ళ సంపాదించుకునే శక్తి వచ్చేదాకా స్వశక్తి, స్వార్జితం యిచ్చే సంతృప్తిని ఎంజాయ్ చేసేలాగా ఇతరులు కట్నకానుకల రూపంలో ఇవ్వాలని ఆశించని విధంగా తల్లిదండ్రులంతా పిలల్ని పెంచితే ఎంత బాగుణ్ను! పిల్లలకి "రెక్కలు" మాత్రం ఇచ్చి పంపేసి తాతల్నాటి ఆస్తుల్ని జాతీయం చేసేసే దేశంలో దరిద్రం కొంతలో కొంతైనా తగుమా. కొందరిళ్ళల్లో ఆస్తులూ, కొందరిళ్ళలో అప్పులూ ఈ వారసత్వంగా ఈ పంపకాలెందుకు? ఈ అసమానతలెందుకు ఆడపిల్లలనీ, మగపిల్లలనీ.... జీవితమంతటికీ మధురస్వప్నం కావలిసిన పెళ్ళికి కట్నంసమస్య. దాని చుటూ ప్రత్యక్షంగా పరోక్షంగావున్న సవాలక్ష మెలికల్లో యిదొకటి — ఏమిటిది తనూ విజ్జి వాదనకి కన్విన్సవుతోందా? ఛి. ఛీ... ఎన్నటికీకాదు. ఈ విషయంలో తను రాజీ పడ్డం జరగదు.

సాయంత్రం పిన్నిగారిమాటలు గుర్తొచ్చాయి. "ఏమమ్మాయ్! ఉద్యోగం చేస్తున్నావా? ఏ మాత్రమిస్తారేం... తమ్ముళ్ళ చదువులకేవన్నా సాయం చేస్తావా? చెయ్యాల్లే....అమ్మా నాన్నా యెంత కష్టపడే వున్ని సాకారు! ఆ కృతజ్ఞత వుండాలి.... ఆఁ... పెళ్ళిమాటేవన్నా అనుకుంటున్నారా... ఎన్నాళ్ళాయి వుద్యోగం చెయ్యబట్టి! విజయకంటే చెల్లు పెద్దదానివిటగా?" మధ్య మధ్య రకరకాల విరుపుల్తో ఆ మాటలన్న తీరు, ఏ అనార్థందు కున్న డిరెక్టరూ సూచించలేనిది! ఏ గొప్ప రచయితా గుప్పించలేనంత శ్లేష ఆ డైలాగ్‌లో.

హఠాత్తుగా సుధకి భయమేసింది.

"నేను రేపు వెళ్ళిపోతాను" — అంది, విజ్జికి కొంచం దగ్గరగా జరుగుతూ — తగ్గింది అరడుగు దూరమే — పెరిగింది అగాధమం తన్పిస్తోంది.

సమాధానం రాలేదు వెల్లికిలాపడుకొని వెలవెలబోతున్న చుక్కల్ని చూస్తూన్న విజ్జి కదిలి, అటు తిరిగి దిండు మెడ కిందికి లాక్కుని బోర్లా పడుకుంది. తన మాట వినపళ్ళేదా?

దీనికెప్పుడు ప్రాణస్నేహితురాలు — తనకక్కర్లేదు. తనివాళొచ్చి రేపెళ్ళిపోతా నన్నా అక్కర్లేదు. పెళ్ళి కావాలి! మొగుడు కావాలి? ఎన్నివేలు పెట్టయినా అర్జంటుగా ఓ మొగాణ్ణి కొనుక్కోవాలి!

విజ్జి తలోంచి మల్లెలవాసన సుతారంగా గాల్లో తేలివచ్చింది మర్చిపోయిన మధుర స్మృతిలా క్రిందినుంచి తెరలు తెరలుగా. ఇందాకట్నుంచీ తను వటించుకోని 'మాలినీ రాజోల్కర్' హిందుస్తానీ ఆలాపన... వదిన కర్ణాటక సంగీతం నేర్చుకుందిట. అన్నయ్యకోసం హిందుస్తానీ యిష్టంగా వింటుంది. ఇప్పుడిక వదిన పైకివచ్చే టైం దాటిపోయింది. సాయంత్రం విజ్జితో ఘర్షణ లేకపోతే తనూవచ్చి సర్దాగా కబుర్లు చెప్పేదేమో... ఇప్పుడు. "కిటికీ పక్క హిమస్నాత మాలతీలత"- ఉహు... వేసవి రాత్రి వెన్నెల స్నాత.... పలకరిస్తూ వుంటే.. వదిన తల్లో మల్లెలు సవరిస్తూనా.... మరి .... మరేంచేస్తూ.... అన్నయ్య'


విజ్జి ఇటు తిరిగి. "ఇదివరకులా" తన మీద చెయ్యేసి దగ్గరికి జరిగి పడుకుంది ఉలిక్కిపడి చూసింతర్వాత... ఏదో అందమైన కల చెదిరిపోయిన అనుభూతి... సడన్‌గా తోచింది. తను లేనప్పుడు విజ్జి బెడ్రూం పక్కన హాల్లో పడుకుంటుంది ఒంటరిగా.

"కోపం వచ్చిందిటే సుధీ?"- తను చాలా సేపట్నుంచి మాట్లాడకపోవడంవల్ల కాబోలు విజ్జినుంచి ఆ ప్రశ్న.


కోపమా! కాదు.. కోపం కాదు— ఉహు.. కోపమే- విజ్జిమీద నేనా? కాదు.... తన మీద తనకేనా? — ఏమో.... ఏమిటో చికాకు.... విరక్తి. అర్థంకాని దుఃఖం. చంద్రుణ్ణి మబ్బు కమ్మేసింది.- చీకటి.... మంచి. "గెటవుట్ ఫ్రం మై మైండ్ యూ డెవిల్" — లేచి కూర్చుని తల విదిలించి. చీర పాదాలకి నిండుగా సర్దుకుని అటు తిరిగి పడుకుని నిద్రకి ఉపక్రమించింది సుధ!

* * *

రిక్షా ఆగిపోయింది - మిగతా వాహనాలన్నిటితో పాటు. రోడ్డు మీద ఏదో విద్యార్థుల ఊరేగింపు పెద్ద పెద్ద బ్యానర్లు పట్టుకుని గొంతులు పగిలేలా స్లోగన్సుతో- అచ్చంగా యిలాగే ఆరోజు తమ యాంటీ శారీ ప్రొసెషన్ - మహాప్రవాహంలాగ. మెన్స్ కాలేజినుంచి బోయ్స్ జూనియర్ కాలేజి ముందుగా. మిషన్ కాంపౌండ్ పక్కగా. పోలీస్ గ్రౌండ్స్



అన్ని రకముల వంట పనులకు
జాన్సన్
కుకింగ్ రేంజి
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.
Suvarna


ఆధునిక 17 జువెల్స్ రిస్ట్‌వాచ్
రు 30/-లకే పొందండి.
స్విస్ మోడల్, ఆల్‌ప్రూఫ్. ఆటోమాటికల్‌గా పరీక్షింపబడిన 17 జువెల్స్ విలువైన రిస్ట్‌వాచ్‌ను మీరు రు. 180లకే కొనగలరు. దీనిని మీరు మా సేల్సు ప్రమోషన్ స్కీము క్రింద రు. 30లకే పొందగలరు. హిందీలోగాని, ఇంగ్లీషులోగాని మీ ఆర్డరును పంపి నిజాన్ని పరీక్షించండి. అడ్వాన్సు అవసరంలేదు.
FIJI Electronics (AJW-30)
Nirmal Puri, Delhi-110 024.



ఒకే ఒక
స్టాపేక్
తలనొప్పిని
త్వరగా శమనము చేయును
• జలుబు మరియు ఫ్లూ
• వొంటి నొప్పి
• పంటి నొప్పి
మొదలగు వాటికీ
ఉపయుక్తం


PP-8001A

దాటుకుని కలెక్టరేట్ దాకా.... ఆ రోడ్డు.... ఆ ప్రొసెషన్... ఆ స్లోగన్స్... ఆఆవేశం ఆ ఉద్రేకం. ఆ ఉడుకురక్తం. అదంతా అలాగే అనంతంగా సాగిపోతుందనుకున్నారు ఎందుకు.... ఎందుకని ఇప్పుడా తీవ్రత లేదు!

"మొన్న సరయూ పెళ్ళికి వెళ్తుంటే ఏదో స్టేషన్లో రేఖ కనిపించింది. ప్రక్కన భర్త-పరిచయం చేసింది" అంది సుధ.

"అవును.... ఎలక్ట్రికలింజినీర్... కట్నం ముప్పైవేలట తెల్సా?" విజ్జి వెంటనే అంది.

"అవునా.... అడుగుదా మనుకున్నాను టైం లేకపోయింది. వరకట్న నిషేధంమీద వ్యాసరచన పోటీలో స్టేట్ లెవెలో ఫస్ట్ ప్రైజ్ కొట్టుకుంది కదూ!"

"నేనడిగేశానుగా....ఏమందో తెలుసా? 'వ్యాసాలు ప్రైజ్‌కోసం రాస్తాం....జీవితానికి అన్వయించుకోడానికా....ఆ పిచ్చి వదులుకో సుఖపడ్తావ్' అంది."

మరోసారైతే ఆ సమాధానం విని అవాక్కయేదేమో.... ఇప్పుడు మాత్రం వేదాంతిలా నవ్వుకుంది. 'అడిగేసిందట'-తను మారలేదు. విజ్జి! మాటల్లో పాత వాసన పోదు.

బ్రిడ్జికింద క్రిష్ణానదిలో నీళ్ళు సన్నటి పాయలాగ నెమ్మదిగా, నిర్మలంగా సాగిపోతున్నాయి. ఉగ్రతంలేదు... ఉద్రేకం లేదు....ప్రకృతికి వుత్సాహం వస్తే వుప్పెనలూ, వరదలూ వస్తాయి. యువతలో ఉత్సాహం పొంగితే ఉద్యమాలూ, ఊరేగింపులూ వస్తాయి. వర్షా వెలువలో ఊళ్ళకి ఊళ్ళు కొట్టుకుపోయినా చివరికి మిగిలిందేమిటి.... ఎడారిలాటి ఇసుక తిన్నెల మధ్య వేటికవే చిన్నగా, సన్నగా, ఒంటరిగా. ప్రవహిస్తున్న నీటిపాయల వంక తదేకంగా చూస్తుండిపోయింది సుధ.


* * *

కాఫీ కప్పుతోపాటుకవరందించిందమ్మ తడిముఖం తడుచుకుని బొట్టయినా పెట్టుకోకుండా కవరు చింపి చదువుకోడంలో నిమగ్నమైపోయింది సుధ.

—"సుధా!

నువ్వు వొచ్చావు, వెళ్ళావు.. మళ్ళీ నా ఒంటరితనమే నాకు మిగిలింది. హుం.... నువ్వున్నప్పుడు దూరమెంది గనకనా... నా బలహీనత నీ ముందుకూడా బైటపడి నా ప్రవర్తన నీకెంత చికాకు, కోపం కల్గించిందో ప్రెయినెక్కుతూ ఒక్కముక్కలో తేల్చి చెప్పావు- 'నా వరస' నీకే కాదే నాకూ నచ్చడం లేదంటే నమ్మతావా? ఒక్కోసారి పిచ్చెక్కి నటవుతుందె సుధా! నాకెందుకలా అవుతుందో అర్థం కాక భయమేస్తుంది. నిజం- ఏమిటీ లైఫ్! ఎలాంటి థ్రిల్ లేదు. హుషారు లేదు. ఉత్సాహంలేదు. వేగం అసలే లేదు. స్లబ్బుగా డల్‌గా, ఉదయం, పగలూ, రాత్రీ తిండీ అర్థంలేని ఆల్‌చన్లూ నిద్రా.... ఒక్కోసారి అదీ కరుణించదు.

కాలేజీ రోజుల్నాటి చైతన్యం తల్చుకొంటే ఆశ్చర్యం వేస్తుంది. పెళ్ళంటే ఏముంది నూరేళ్ళ పంట. పిల్లా పీచూ అంతా రొటీన్. బోర్-డ్యామ్ బోర్ అనుకునే వాళ్ళం- మన ముందువాళ్ళు పెద్దవాళ్ళు అంతా పిచ్చివాళ్ళూ, చేతకాని దద్దమ్మలూ అయినట్లు. మనమంతా యేదేదో సాధించేయాలని కలలు. అలా కబురుచెప్పిన మన టీం టీమంతా వొక్కొక్కళ్ళే పెళ్ళిళ్ళు చేసుకునియెలాటి




కబుర్లు చెబుతున్నారో చూశావా వాళ్ళు చెప్పడమేమిట్లే—ఆ రొటీనోనె వెరైటీ. ఆ బంధాల్లోనే ఏదో పరమార్థం కనిపించక పోతే లోకంలో యిన్ని పెళ్ళిళ్ళెలా అవుతున్నాయి- ఇన్ని సంసారాలెలా యేర్పడుతున్నాయి?

పెళ్ళి చేసుకున్న మన ఫ్రెండ్స్‌మీద నాకు జెలసీలేదు. కోపం అంతకన్నాలేదు. కట్నం తీసుకున్నంత మాత్రాన వాళ్ళంతరి భర్తలూ డబ్బు మనుషులు కారు. అత్తమామల్ని పీడించే రాక్షసులంతకన్నా కారు. నా కన్పిస్తుంది- మూడొంతుల మంది ఏదో ఇది ఆచారంగా వస్తోంది గనకనూ, ఇచ్చేవాళ్ళు సిద్ధపడి ముందుగానే 'ఇంతిస్తాం' అని తయారవుతున్నారు గనకనూ, అవకాశం వున్నచోట 'డబ్బుచేదా' అని వదులుకోడం ఇష్టంలేక కట్నాలు తీసుకుంటున్నారుగని కట్నంకోసం పీటల మీద పెళ్ళిళ్ళాపుకునేంత మూర్ఖులుకారని! వీళ్ళల్లో పెళ్ళి తర్వాత మామగారు పండక్కి పిల్చి బట్టలు పెట్టబోతే "అబ్బే దేనికండీ శ్రమా ఖర్చు" అని తిరస్కరించేంత మంచివాళ్ళున్నారు ఉదాహరణకి మన సరయూ భర్తని తీస్కో- మరదలి పెళ్ళికి అయిదువేలు అతను సర్దాట- మళ్ళీ ఇవ్వక్కర్లేదంటూ — కట్నం అక్కర్లేగని ప్రగల్భాలు పల్కి లాంఛనాల డబ్బులాగి జీవితాంతం ఇంకా సాధిస్తూనే వుండే ప్రబుద్ధుల్లేరంటావా?

ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే- అంతా కొదిసేపు ఘర్షణ ... ఆదర్శాలనీ, ఆశయాలనీ కాస్సంత సడలించుకుని సుఖపడేమార్గం చూసుకోడం మంచిదేమోనన్న యోచన.

సంఘంలో గౌరవం, సెక్యూరిటీ- వీటి సంగతి వదిలేదాం....ఎందుకంటే డాకర్లు, లాయర్లు, ప్రొఫెసర్స్, రైటర్స్, స్వతంత్రంగా బ్రతికే ఎందరో "మిస్" లకి వాళ్ళున్న లెవెలూ. స్టేటసూబట్టి పైరెంటికీ ధోకా లేకపోవచ్చు. నాలాంటి సామాన్య కన్యకి 'లొంగుబాటు'కి నే చెబుతున్న కారణాలు సరైనవా, కావా ఆలోచించు.

మనం, మనమేకాదు. మన్లాంటి ఇళ్ళలో ఏ ఆడపిల్లా తన అంతరాత్మముందే తను ధైర్యంగా ఒప్పుకోని 'అవసరం' ఒకటుంది- అది,- సెక్స్"

చదువుకుపోతున్న సుధ స్పీడ్‌బ్రేకర్ డ్డుపడ్డట్టు ఆగి, క్షణం కలవరపడింది.

"ఈమధ్యనే ఎక్కడో ఓ నవల్లో చదివాను. 'సెక్స్? దానికోసం పెళ్ళే అక్కర్లేదు' అంటాడో హీరో- అదే మాట ఒక ఆడపిల్ల- నేను- పోనీ నువ్వు- అనగలమా? అనకపోతే ఆ అవసరం

లేనదేనా? లేదంటే ప్రకృతి సిద్ధమైన ఒక జీవచైతన్యానికి మనం ఎడంగా, దూరంగా వున్నదేనా? 'పెళ్ళి' అనే లైసెన్స్ లేకుండా ఆ అనుభవానికి పుస్తకతోనే మన మనసుల్లో జీర్ణించుకుపోయిన నైతిక విలువల సెంటిమెంట్స్ అడ్డుపడకుండా వుంటాయా?

సుధా! సెక్స్ కన్నా సున్నితమైన, బలమైన 'అవసరం' మరోటి వుంది. అది స్నేహం. ప్లస్ ప్రేమ ఒక వ్యక్తితో 'నా' అనే శాశ్వతమైన భావన

మానసికంగా, శారీరకంగా మనని వొంటరితనానికి దూరంచేసే తోడుకావాలి. మన సహచర్యంలో ఆనందం పొంది, తన ప్రెజెన్స్‌లో మనకి స్వర్గం చూపే సఖుడు, స్నేహితుడు కావాలి.

ఒక అద్భుతమైన ప్రకృతి దృశ్యం తిలకించేటప్పుడు-

ఒక కృష్ణశాస్త్రి మూగవేదన రెప్పలు తడిపే భావుకత్వపు టచ్‌లో-

ఒక చిట్టిబాబు వీణానాదంలో కోయిలమ్మ 'కూ' పెట్టినప్పుడు-

ఓ ఉదయపు లేయెండ గడ్డిపరకపై నీటిముత్యాన్ని మెరిపించినప్పుడు, ఓ వెన్నెల రాత్రి గాలితో తేలివచ్చే ఫిడేల్ ఆలాపనలో... ఒక్కటేమిటి సుధా! ప్రకృతిలో స్పందింపజేసే ప్రతి అంగం, ప్రతి మాధుర్యం నీ ఒంటరితనాన్ని గుర్తు చేసుంది!

మోయలేని ఈ మెలాంకలీ ఫీలింగ్‌ని పంచుకోడానికి "నువ్వు కావాలి. నువ్వు రావాలి' అని హృదయం ఆర్తిగా పిలిచే పిలుపు అందుకునేందుకు ... 'ఎవరో' కావాలి! యుగయుగాలు నిరీక్షించి, యోజనాలు నడిచి వచ్చి, 'నా కోసం' నా అంత అలసి వచ్చిన పాంథుడిని సేదదీర్చే ఎద పానుపు.... మనసు పొంగగలిగిన ప్రతి అనుభూతినీ ఒకేచోట ఒకే ఒక్క అద్భుతమైన అనుభవంలో.. ఓహ్హో.. ఏమిటిది.. నేనేమైపోతున్నాను సుధా! నాకు పిచ్చిగాని పట్టలేదుగదా అని నీకనుమానం వస్తోందేమో—

అంతరిసంగతి నాకు తెలీదుగాని సుధా. నీ దగ్గర నాకు దాపరికమేమిటి? - "నా బాహ్యప్రవర్తనలో పెరుగుతున్న రఫ్‌నెస్‌కీ, చికాకుకీ, కోపతాపాలకీ - ఒకటి కాదు. రకరకాల కాంప్లెక్సెస్‌కీ కారణం నాకు స్పష్టంగా తెలుసు! లోలోపల పెరిగిపోతున్న ఒంటరితనం .... ఏదో తపన .... తహతహ.. ఏదో చెయ్యలేకపోతున్నాననే ఏదో పొందలేని, ఇవ్వలేని నిస్సహాయత..- దిగులు బెంగ ... ఇంత ప్రేమ, ఇంత స్పందన, ఇంత వేదన.... ఇంత....ఇంత


## ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 396121


**SUPREME CORPORATION (BANKERS)**

1-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY- 400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో



"బాలజ్యోతి" చదివి ఆనందించండి!

ఇంత ఇంత జీవితమంతా ఎవరితో పంచుకోకుండావ్యర్థమైపోతోందన్న బాధ! ఒక తాత్కాలికమైన అవసరం కోసం స్త్రీని కొనుక్కుంటారు కొందరు మొగవాళ్ళు : నాకు శాశ్వతంగాఒక స్నేహితుడుకావాలి. ఆ స్నేహితుడుకోసం కొంత 'మూల్యం' చెల్లించాల్సివస్తే- తప్పేమిటి। అతను నావాడు అయినప్పుడు, ఇచ్చిన డబ్బుకి తన-పర భేదమేమిటి...."

—అక్షరాలు అలుక్కుపోయి అంతా మసక మసగ్గా వుంది. ధ్వని-ప్రతిధ్వని.... స్పందన- ప్రతిస్పందన, మేఘాలుకమ్ముకొస్తున్నాయి- ఏదో హోరు.

"లైటు వేసుకోక చీకట్లో కూచున్నావేం ?"— అమ్మ.

పట్టపగల్లా పరచుకొన్న వెలుగ్లో— ఉలిక్కిపడి తలెత్తిన సుధ కళ్ళలో తళుక్కున తడి మెరుపు.

"అమ్మా-ప్లీజ్ లైటార్పెయ్"—సుధ చివరక్షరం పల్కేసరికి గదిలో మళ్ళీ పర్చుకుంది చీకటి. నిశ్శబ్దంగా నిష్క్రమించింది అమ్మ.... ఆ క్షణం అలా జరక్కుండావుంటే అమ్మ రాకుండా, లైటు వెలక్కుండా.... ఎంత బావుండేది.

కరువుదీరా, కసిదీరా....ఉహుఁ "ఏరు మనసారగా ఏడ్వనీరు నన్ను" .... "ఒక క్రిష్ణశాస్త్రి మూగవేదనలో" — విజ్జీ విజ్జీ! కొబ్బరికాయలో శిలాకణజాలం పగిలి బైటికి స్రవించే తీయటికొబ్బరి నీళ్ళలాంటి విజ్జి వేదన... వెలుగు చూస్తే ఇంకిపోయే. శబ్దం వింటే పారిపోయే తన కన్నీళ్ళు? ఎందుకు వాటికంత సెన్సిటివ్‌నెస్?

వెచ్చగా కళ్ళనిండిన నీళ్ళు ఒకే ఒక్క నీటిబొట్టై ఏ నవ్వు కాంతినో తనలో విశ్లేషణం చెందించుకుని, తన మానసాకాశంలో ఇంద్రధనుస్సు సృషించి.... ఎక్కడ ఆ నవ్వే పెదవులు? తన తడి రెప్పలు అద్దుకున్న తడితడి మెరుపుల తీయని పెదవులు- నవ్వుకుంది. ఎప్పుడూ రాని సరిక్రొత్త ఊహ. క్షణంకన్నా ఎంతో తక్కువ సేపు పులకింపచేసిన అనుభూతి.

మరుక్షణం- మండువేసవి మధ్యాహ్నం నాలుగు వర్షపు చినుకులు పడ్డనేల మరికాస్త వేడి ఆవిర్లు ఎగజిమ్మినట్లుగా మనసులో చిత్రమైన తడితడి డ్రైనెస్—

చాలాసేపలా కూర్చుండిపోయింది సుధ. చిందరవందరగా తీసుకొస్తున్న ఆలోచనలు....లేచి నుంచుని లైటు వేసింది. ఎదురుగా అల్మైరా— కెపాసిటీకి మించిన బట్టలూ. పుస్తకాలూ నిండి ఒక్కో అరా ఒక్క చెత్తకుండీలా వుండి తలుపులు మూసివున్నా బలవంతాన తెర్చుకుని బైటికొస్తున్నాయి ఒక్కసారిగా విసుగుముంచుకొచ్చింది—తన బుర్రలోవుంది వెధవ అల్మారా....ట్రాష్....తో సెయ్ లోపలికి....మూసెయ్ తలుపులు.... వేసెయ్ తాళం....

ఉత్తరం అల్మైర్లో పడేసి తలుపు బలంగా నొక్కి వెనక్కి తిరిగేలోగా కిర్రుమంటూ తెరుచుకుంది. అస్తవ్యస్తంగా పడున్న పుస్తకాల్లో ఒకటి కొద్దిగా ఇవతలికి వచ్చి తలుపుకడ్డంగా నిల్చింది.

ఉత్తరం మెల్లిగా జారి కిందపడింది. విసుగ్గా వంగి ఉత్తరం పైకితీసి లోపల పడెయ్యబోయి ఆగిపోయింది. తలుపులు బార్లాతెరిచి ఓ క్షణం చూసి—"లాభంలేదు సర్దాలి" అనుకుని ఓ నిశ్చయానికొచ్చినట్టు ఆ క్షణాన్నే మొదలెట్టింది. ఒక్కోటీ బైటికితీసి నీట్‌గా సర్దటం—

* * *

"ఏమిటాలోచన ? ఇందాకటు త్తరం విజ్జినించేనా ?" మజ్జిగ వడ్డిస్తూ అమ్మ ప్రశ్న- "ఏమంటుందేమిటి ?"

వచ్చాక తను వెళ్ళేసరికి జరుగుతున్న విజ్జి పెళ్ళిచూపుల గురించి చెప్పింది సుధ తల్లితో. అప్పుడే కాదు. ఇందాకకూడా. లైటార్పి తన మానాన తననొదిలేసి వెళ్ళిపోడం తప్ప ఆవిడ ఏమీ కామెంట్ చెయ్యలేదు. అప్పటికిప్పుడు సుధ జవాబు చెప్పే లోపున మరోమాట అందావిడ.

"నయానో. భయానో నచ్చజెప్పి పిల్లి పెళ్ళి చెయ్యాల్సిందిపోయి. కట్నంఖర్చు తప్పుతుందిగదాని కూతురిపెళ్ళి చెయ్యకుండా కూచున్నారయ్యా .... సంపాదన్లో కూడా పడిందిగా యికనేం ?" అంటున్నార్ట బంధుజనాలు... మొన్న మీ శంకరం బావ పెళ్ళిలో మీ నాన్నొక్కరూ వెళ్ళి బ్రతికించారు. నే వెళ్తే మీదపడి పీకేద్దురు అమ్మలక్కలంతా—"

అడక తెల్లో పోక చెక్క గుర్తొచ్చింది సుధకి—ఆఖరికి విజ్జికూడా వాళ్ళలాగే మాట్లాడింపని తెలిస్తే?

తన తోటి ఆఫీసర్ల భార్యల్లా వంటెడు నగలూ, పెట్టెడు పట్టుచీరలూ లేవమ్మకి. ఇంటినిండా ఖరీదైన ఫర్నిచరూ లేదు- కావాలనే కోరిక ఆవిడకీ.ఆవిడ కోరి చెవిని లుకట్టుకొని పోరితే సంపాదించే అవకాశం నాన్నకీ- లేవా? తమ్ముడు రాత్రింబవళ్ళు కష్టపడి సంపాయించుకోలేని ఇంజినీరింగ్ సీటు నాన్న ఎందుం చేత్తో సంపాయించగలిగితే కాపిటీషన్ ఫీజు కట్టి సంపాయిచ్చొచ్చు నని తెలీదా? ఏ అవసరాలకీ చలించని వాళ్ళ ప్రిన్సిపుల్స్ తనగురించి మొగలంటా కదిలిపోతున్నాయా? విమర్శలకి తట్టుకోలేక వీగిపోతున్నాయా? ఎవరి బాగోగులు వాళ్ళకి తెలీవా? ఎవరి పిల్లల భవిష్యత్తు గురించి వాళ్ళకి ఆలోచన, ఆందోళన వుండవా? పైనుంచి ఈ విమర్శలూ విసుర్లూ ఏమిటి?

"విజ్జేమంటుందని కదూ అడిగావు? రాత్రికి కూచుని జవాబు రాసాను - రేపొకే సారి చూద్దువుగాని అదేదనేదీ. నేనేమనేదీనీ...." అంటూ చెయ్యి కడుక్కుని లేచింది సుధ.

* * *

విజ్జూ!

ఇన్నాళ్ళూ అనుకునేదాన్ని. ఒక ఉద్యమంలో పాల్గొంటూ ఉపన్యాసాలు వింటూ ఊరేగింపులో నడుస్తూ కలిసికట్టుగా ప్రతిజ్ఞలు చేస్తుండగా మనలో పొంగులువారిన ఆవేశం, ఆ సంఘటిత శక్తి, అంతా ఏమైపోయింది- పురి విడిపోయిన దారంలో పోగులా అందరూ ఎందుకిలా ఒక్కొక్కరే విడిపోతున్నారూ అని. పూర్వం మహర్షుల తపోభంగానికి అప్సరాంగనల్ని సృష్టించి వదిలేవార్ట ! అలా వున్నాయి నువ్వు చెప్పిన, నన్ను కదిలించిన ఆ "అందమైన అవసరాలు"—స్నేహం, ప్రేమా....వగైరా. ఎంత తీయగా టెంప్ట్ చేసాయి నిజంగా!

లంచానికి సగాలాక్ష మారుపేర్లలా, కట్నానికి "లాంఛనాలూ", "బహుమతులూ", "గ్రాండ్‌గా పెళ్ళి చెయ్యడం" వగైరా పాత పేర్లకన్నా సరిక్రొత్తగా

## జోకాభిరామాయణం

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో వారం వారం ప్రచురణకు పాఠకులనుంచి చక్కని జోక్స్ ఆహ్వానిస్తున్నాము ప్రచురించిన వాటికి స్వల్ప పారితోషికం వుంటుంది. జోక్స్ పంపేవారు తమ పూర్తి చిరునామా ఇవ్వాలి. ప్రచురణ యోగ్యం కానివి తిప్పి పంపబడవు.

చిరునామా :

'జోకాభిరామాయణం'

C/o ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

లబ్బీపేట, బాక్స్ నెం. 712,

విజయవాడ-520 010.

—ఎడిటర్

వుంది. నువ్వు పెట్టిన కొత్తపేరు- "స్నేహితుడి కోసం మూల్యం". స్నేహం కూడా డబ్బుకి అమ్ముడుపోతే హతవిధీ! ఇతనేమిటి ఈ ప్రపంచంలో అమూల్యమైనది ఇచ్చుకోడానికి డబ్బుంటూ వుంటే. ఏ పేరైనా పెటుకోవచ్చు విజ్జీ! ఈ రోజు కట్నం పేరుతో ఇవ్వకపోయినా రేపొద్దున అన్నదమ్ములతోపాటు పిత్రార్జితానికి 'హక్కుదారు'గా ప్రకటించుకునే 'షోర్స్' కన్పిసే ఆలస్యంగానైనా అవుతుంది పెళ్ళి. నో ప్రాబెం! సమస్య నీలాంటి వాళ్ళది కాదు. నాలుగురాళ్ళు స్వయంగా సంపాయించుకోగలిగిన నాలాంటి వాళ్ళదీ కాదు. (బంగారు గుడ్లు పెట్టే బాతు కూడా వెంట బండెడు రూపాయలు తేవాలనుకొనే ప్రబుద్ధులూ వుంటారనుకో!) తల తాకట్టుపెట్టినా పైసా పుట్టనివాళ్ళది! నెలజీతం తిండికీ, బట్టకీ, పిల్లల చదువులకీ హాళ్ళికి హాళ్ళిగా సరిపోయీ, సరిపోని బడుగు జీతగాళ్ళది! సంస్కరణలు జరగాల్సింది అలాటివాళ్ళని దృష్టిలో వుంచుకుని! సంస్కరణలూ, విప్లవాలూ ఆకాశంలోంచి వూడిపడవు.... ఏ సన్రిగులూ లేకుండా. ఏ ఒక్కవ్యక్తీ నషపోకుండా —

సరైన ధర పలక్కపోతే సరుకు దాచుకుంటాడుగాని అమ్మడు వ్యాపారస్తుడు. తమ తమ రేట్లకి సరిపడా ఇవ్వగల వాళ్ళని వెతుక్కునే చేసుకుంటున్నారుగాని ఇచ్చేవాళ్ళు సిద్ధంగావున్నారు గనుక తీసుకుంటున్నారని సమర్థించుకోడం తెలివితక్కువ. కన్నపిల్లలూ, తోడబుట్టిన చెల్లెళ్ళే తమ సంగతి పట్టించుకోడం లేదని అభాండాలు వేసి నిందిస్తున్నప్పుడు 'ఇచ్చేవాళ్ళు' మాత్రం ఎందుకుండరు?.... అదృష్టవశాతూ మన ఫ్రెండ్స్‌కి దొరికిన 'మంచి మొగుళ్ళు' మాత్రమే నీ దృష్టికి కన్పిస్తున్నారు- కట్నం పూర్తిగా ముట్టచెప్పలేదనీ, తనకి ఉద్యోగంలో ప్రమోషన్ కోసం రెకమండ్ చెయ్యలేదనీ మామగారి మీద కోపంతో మన మేడమ్ చెల్లెల్ని భర దారుణంగా స్టవ్ మీదికి తోసేసి తగలబెట్టి చంపిన నిన్నమొన్నటి సంఘటన నీకు గుర్తురాలేదు ఎంత సరదాగా మాట్లాడే యింగ్లీష్ మేడమ్ ఎలా తయారయ్యారు బెంగతో- నీకు తెలుసా? ఆవిడకి మతికూడా సరిగా వుంటంలేదని చెప్పింది. మొన్న వేదవతి కన్పించి సెటిలయిన కూతురిపెళ్ళి కాన్సిల్ చెయ్యమనీ, అసలు కూతుళ్ళకి పెళ్ళే చెయ్యననీ అంటున్నార్ట ఆవిడ! ప్రతి రోజూ పేపర్లలో వార్తల సంగతివదలేయి. మన కళ్ళముందు జరిగిన ఈ ఘోరం చాలదూ? ఇంకా.... ఇంకా.... మనదాకారాని యిలాటి ఘోరాలు ఎన్ని వందలు.... యెన్ని వేలు! "నేను సహితం.... సమిధనొక్కటి ఆహుతిస్తాను" అనుకోడంకూడా వూరివారందర్నీ వుద్ధరించటమవుతుందనీ. మనం ఒక్కరం భీష్మించుకూర్చోడం దేశవ్యాపంగావున్న సమస్యకి పరిష్కారమవుతుందనీ అనుకోడంలేదు నేను.

ఏ విలువలమీగ నమ్మకం నిన్ను కొన్ని పనులకు దూరంగా వుంచుతోంది? కడుపు కాలుతోన్నా పొరిగింట్లో దొంగతనం చెయ్యవు- కనీసం చెయ్యిచాచి అడుక్కోలేవు అంతెందుకు? "సెక్స్? దానికోసం పెళ్ళే అక్కర్లేదు" అని అనుకోకుండా ఏ సెంటిమెంట్ నీకు అడ్డుపడ్తోంది?

నీకు అతని అవసరం ఎంతో, అతనికి నీ అవసరమూ అంతే. అయినప్పుడు ఆ బంధం డబ్బు ప్రాతిపదికగా ఎందుకు ఏర్పడాలి? డాక్టరుకింత, లాయరుకింత. ఇంజినీరుకింత, లెక్చరరుకింత, క్లర్కుకైతే ఇంత- లక్షలూ వేలవారీగా మేరేజ్ మార్కెట్లో రేట్లు- 'కాసు'నిబట్టి వేశ్యలకీ రేట్లుంటాయిట అలాగ. సెక్స్‌ని కొనుక్కోడానికి కనీసం ప్రేమించిన వాడితోనైనా 'లైసెన్స్' లేకుండా ఆ అనుభవానికి అడ్డొచ్చే నైతిక విలువల సెంటిమెంట్స్, స్నేహం, తోడు, సెక్యూరిటీ వగైరా అందమైన పేర్లతో భర్తని కొనుక్కోడానికి అడ్డురావా?

ఏ ప్రిన్సిపుల్ అయినా మనం నమ్మి ఆచరించినంతకాలమే దానికి విలువ! చట్టానికీ, శాసనానికీ అందనంతకాలం ఎందరెన్ని అతిక్రమించడంలేదు?—

"ఉద్యోగం చేస్తున్నాను.... ఇంట్లో నా పెళ్ళి సంగతి పట్టించుకోడంలేదు" అని వాపోతూ 'ప్రశ్నావళి', 'జవాబులు' శీర్షికలకి వచ్చే ఉత్తరాల్ని విమర్శిస్తూ "ఇన్‌వర్టిబ్రేట్స్" (వెన్నెముకలేని జీవులు) అనే పేర్తో వ్యాసం రాసి ప్రైజ్ తెచ్చుకున్న నువ్వు, అన్నావదిన పట్టించుకోరన్న భయంతో ఉద్యోగ ప్రయత్నం చెయ్యకపోడం కన్న ట్రాజెడీ వేరే ఏముంది? ఇంత ఘోరంగా దిగజార్చేదే ప్రాక్టికల్ థింకింగ్ అయితే, అది నీకూ- నాకూ- ఎవ్వరికీ వద్దు! నా బుర్ర చెడగొట్టే మత్తుమందు లెటర్స్ ఇక రాయకు!

— నీ సుధ

మాయా రచయిత్రి
జొన్నలగడ్డ లలితాదేవి
రచనలు..
సంసార మాయ ...... 7.50
మనిషి-మమత ...... 6.00
రాగ తరంగాలు ...... 6.00
స్వార్థం కోరిన త్యాగం ...... 6.00
లైఫ్ పార్ట్నర్ ...... 8.00
చిరుగాలిలో సడిగంటలు 8.00
ఓ తండ్రీకొడుకుల కథ 8.00
శివజ్యోతి ...... 8.00
బెటర్ హాఫ్ ...... 8.00
విష్ణుప్రియ ...... 9.00
సాములోరి సంతానం 9.00
త్యాగాల రేవులో రాగాల పడవ 8.00
అగ్నిపుత్రి ...... 10.00
ఆకాశగంగ ...... 10.00
సుమతి కథ ...... 10.00
మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో కొనండి లేదా కోరిన పుస్తకాల ఖరీదులో రూపాయి తగ్గించి M.O పంపితే ఆ రూపాయికి V.P పోస్టులో పంపుతాము—
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్. విజయవాడ-2